నిజామాబాద్,జూన్ 11: రాష్ట్రంలో పాఠశాలల పునఃప్రారంభానికి వేళయింది. బుధవారం నుంచి ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ వంటి అన్నిరకాల స్కూళ్లు తిరిగి తెరచుకోనున్నాయి. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా అందించడానికి పుస్తకాలు, యూనిఫామ్‌లను ఇప్పటికే సిద్ధం చేశారు. వీటితోపాటు అమ్మ ఆద ర్శ కమిటీల పర్యవేక్షణలో స్కూళ్లలో మరమ్మతు పనులు, ఇతర అవసరాల ఏర్పాట్లను పూర్తి చేశారు. స్కూళ్ల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ కమిటీల్లో విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు ఎస్‌హెచ్‌జీ గ్రూపుల సభ్యులు, టీచర్లు, ఇతర అధికారులు ఉన్నారు. స్కూల్ పరిధిలో చేపట్టే ప్రతి పనినీ ఈ కమిటీల ద్వారానే నిర్వహిస్తున్నారు. స్కూళ్లలో మరమ్మతు పనులు, మంచినీటి సరఫరా, టాయిలెట్ల ఏర్పాటు వంటి పనులను ఈ కమిటీలే చూసుకుంటున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే సుమారు రూ.600 కోట్లతో మరమ్మతు పనులను,మంచినీటి సరఫరా, టాయిలెట్ల ఏర్పాటు వంటి పనులను ఈ కమిటీలే చూసుకుంటున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే సుమారు రూ.600 కోట్లతో మరమ్మతు పనులను పూర్తి చేశారు.

మిగతా 3లో...



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

నిజామాబాద్

బుధవారం 12 జూన్ 2024 పేజీలు 8




# మోగిన బడిగంట

**నేటి నుంచి తెరుచుకోనున్న పాఠశాలలు**

**ఉచిత పుస్తకాలు, యూనిఫామ్‌లు సిద్ధం**

# ‘మిషన్ భగీరథ’పై ఇంటింటి సర్వే

**- యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్న సిబ్బంది - ప్రజల నుంచి మిశ్రమ స్పందన**

**నిజామాబాద్,జూన్ 11:**

గద్వాల, జూన్ 11 : మిషన్ భగీరథపై రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభించింది. ఈ పథకం ప్రారంభమై అయిదేళ్లయినా క్షేత్ర స్థాయిలో సమస్యలు వెంటాడుతున్నాయి. పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు అంతంత మాత్రంగానే సరఫరా అవుతోంది. కొన్ని గ్రామాల్లో నల్లాలు కూడా అమర్చలేదు. పైపులైన్లు, లీకేజీల మరమ్మతు ఖర్చులను గ్రామ పంచాయితీలే భరిస్తున్నాయి. తాగు సరఫరా లేని ఆవాసాలు, ప్రాంతాలు, ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటి సర్వేను ప్రారంభించింది.

**సర్వే సాగనుంది ఇలా..**

జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ ఆధ్వర్యంలో పది రోజుల పాటు ఇంటింటి సర్వే చేపట్టనున్నారు. సర్వేలో మిషన్ భగీరథ అధికారులకు భాగస్వామ్యం కల్పించలేదు. వారిని పక్కకు పెట్టి ఎంపీడీవోలు, ఎంపీవోలు, గ్రామ కార్యదర్శులు, ఉపాధి ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఐకేపీ సిబ్బందికి బాధ్యతలు అప్పగించి, వారికి విక్షణ ఇచ్చి సర్వే కు పంపించారు. వారు ప్రతీ రోజు 25 నుంచి 30 ఇళ్లను సర్వే చేసి వివరాలను సంబంధిత యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. సర్వేలో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ ఉందా...?, నీళ్లు వస్తున్నాయా...?, ఎన్ని రోజులకు ఒకసారి వస్తున్నాయి. 100 లీటర్లు వస్తున్నాయా..? వచ్చే నీళ్లు మిషన్ భగీరథం నీళ్లా...? స్థానిక బోరుబావుల నీళ్లా..? తదితర వివరాలు తెలుసుకుంటున్నారు.



అలాగే యజమాని పేరు, ఆధార్, సెల్ నెంబర్లతో కలిపి యాప్ లో నమోదు చేస్తున్నారు. యజమాని ఫోటో, ఇంటితో పాటు, నల్లా ఫోటోను కూడా తీసి అప్‌లోడ్ చేస్తున్నారు. ఆ తర్వాత యజమాని సెల్ నెంబర్‌కు ఓటీపీ వస్తుంది దానిని ఎంటర్ చేస్తే ధ్రువీకరణ పూర్తవుతుంది.

**అన్నీ రైటే అన్నట్లుగా నమోదు**

కాగా ఇంటింటా సర్వేకు వెళ్లిన సర్వే అధికారులకు ప్రజల నుంచి మిశ్రమ స్పందన లభిస్తోంది.

మిగతా 3లో...

# ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని ఇల్లు నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలి

**- సిపిఐ నాయకుల డిమాండ్**



కోటగిరి మండల కేంద్రంలో జర్నలిస్ట్ కాలనీ లో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని ఇల్లు నిర్మాణం చేపడుతూ తున్న వ్యక్తి పై చర్య తీసుకోగలరని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కోటగిరి తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సిపిఐ మండల కార్యదర్శి ఏ విటల్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్ట్ పేరుతో కాంట్రాక్టర్ ధనవంతుడైన శ్రీనివాస్ రావు అనే వ్యక్తి రాజకీయ బలంతో దర్జాగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని ఇల్లు నిర్మించు కుంటున్నాడు దీనివలన నిజమైన నిరుపేదలు ఇళ్ల స్థలాలు కోల్పోతున్నారని లక్షలాది రూపాయలకు ఇల్లును అమ్ముకొని దర్జాగా జీవిస్తున్నారని అసలైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు లేక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకున్న కాంట్రాక్టర్ పై రెవిన్యూ అధికారులు పూర్తి విచారణ జరిపించి ఆక్రమించుకుని ఇల్లు నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్ పై చట్టరీత్య చర్య తీసుకొని ఆక్రమించుకున్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని నిజమైన నిరుపేదలకు ఇవ్వాలని లేనియెడల దశలవారికి దఫల వారీగా ఉద్యమాలు చేపడతామని సిపిఐ డిమాండ్ చేసింది కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నల్లగంగాధర్, ఎన్ గోపి, దుబాయ్ సాయిలు, సున్నం పురుషోత్తం, వై దత్తు, శంకర్ రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలి

**పీఓడబ్ల్యూ నాయకుల డిమాండ్**

**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 11 :-** గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో భాగంగా మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అమలు పరుస్తున్నందుకు పీఓడబ్ల్యూ పట్టణ అధ్యక్షురాలు హర్షం వ్యక్తం చేశారు. ఉచిత బస్సు ప్రయాణాన్ని అలాగే కొనసాగిస్తూ బస్సుల సంఖ్యని పెంచాలంటూ ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు బోధన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బోధన్ బస్ డిపో ముందు మంగళవారం ధర్నా చేసి,డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షురాలు బి.నాగమణి మాట్లాడుతూ ప్రభుత్వం బస్సుల సంఖ్యను తగ్గించిందని దాని మూలంగా ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని,పురుష ప్రయాణికులు మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కొనసాగించడం మూలంగానే మాకు ఈ ఇబ్బందులు కలుగుతున్నాయని మహిళలను నిందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మరో నాలుగు రోజులు అయితే చదివే పిల్లలకు పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమవుతాయని దాంతో ఇంకా ఎక్కువ




సమస్యలు ఎదురవుతాయని ఎక్స్ప్రెస్,ఆర్డినరీ బస్సులను పెంచాలని డిమాండ్ చేశారు.పొమ్మనలేక పొగ పెడుతున్నట్లు ప్రజలలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం పట్ల వ్యతిరేకత పెరిగాక దీన్ని రద్దు చేయాలని చూస్తే ప్రగతిశీల మహిళా సంఘం సహించదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు బీపాషాబేగం ,గంగామని, లక్ష్మి,సాయవ్వ, రేహనాబేగం, కళావతి,హైమది,కే.నాగమణి,నవీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ ఎమ్మెల్యే ను కలిసిన గ్రామాభివృద్ధి కమిటీ



**సిరికొండ, జూన్ 11 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్:** మండలంలోని చిన్నవాల్గోట్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ని మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం వారు మాట్లాడుతూ..... చిన్నవాల్గోట్ గ్రామంలో పలు సమస్యలు ఉన్నాయని,వాటిని పరిష్కరించాలని కోరారు.ఆర్టీసీ బస్సు,గ్రామంలో బైపాస్ రోడ్డు నిర్మాణం, సబ్ స్టేషన్,డ్రైనేజీలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని పరిష్కరించాలని కోరారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలో నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ బాడాల రాజారెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రొండ్ల గోవర్ధన్ రెడ్డి,గుంటపల్లి పావుల్ తదితరులు పాల్గొన్నారు.

# సీజ్ చేసిన ఎరువుల గోదామును తనిఖీ చేసిన ఏడిఏ



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 11 :** ఈనెల ఆరవ తేదీన రెంజల్ ప్రాథమిక సహకార సంఘం ఎరువుల ఫర్టిలైజర్ దుకాణాన్ని సీజ్ చేసిన గోదాములోని ఎరువులను బోధన్ ఏడిఏ సంతోష్ తనిఖీ చేపట్టారు. మంగళవారం మండల కేంద్రంలోని సొసైటీ ఆధ్వర్యంలో గల ఎరువుల గోధుమ లోని సుమారు 1170 బస్తాలను వాటి విలువ సుమారు పది లక్షల 66,601 గల నిల్వ ఎరువులు లకు సంబంధించిన రికార్డులను బస్తాలను ఆయన తనిఖీ చేశారు. 12వ తేదీన జిల్లా కలెక్టర్ రేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ లో హాజరు పర్చనున్నట్లు అధికారులు తెలిపారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి, సొసైటీ కార్యదర్శి రాము తదితరులు ఉన్నారు.

# బోధన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో దివంగత రామోజీరావుకు ఘన నివాళులు



**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 11 :-** బోధన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామోజీ గ్రూపు సంస్థల అధిపతి దివంగత రామోజీరావు ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ మంగళవారం పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ లో ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రెస్ క్లబ్ సలహా దారులు సాగిరాజు బలరామ రాజు,అధ్యక్షుడు తేళ్ళ రవి కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్(వాసు) లు మాట్లాడుతూ రామోజీరావు మీడియా రంగానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కుర్షిద్,గోపి,అహ్మద్,సునీల్, రాజులాల్,స్వామి,మధు, రాజశేఖర్,జగన్,రాజేష్,శివ,శివ ప్రసాద్,మేరాజ్,రఫీక్ పాల్గొన్నారు.

# నేడు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బోధన్‌కు రాక



**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 11 :-** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో బాగంగా నేడు ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి బోధన్ కు విచ్చేస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారి నాగనాత్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(జేసీ) నందు విద్యార్థినీ, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్, యూనిఫార్మ్అందించడం జరుగుతుందని అన్నారు.ఇట్టి కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు హాజరు కావాలని అన్నారు.

# ఎన్టీఆర్,చంద్రబాబు నాయుడు అభిమానుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 11 :-** తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న శుభ సందర్భంగా నేడు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.వి.హనుమంతరావు ఓ ప్రకటనలో తెలిపారు.ఇట్టి కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పార్టీ శ్రేణులు ఎన్టీఆర్,చంద్రబాబు నాయుడు అభిమాన సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బడీబాట కార్యక్రమంలో పాల్గొన్న జడ్పి చైర్మెన్




**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 11:** బడీడు పిల్లలను బడిలో చేర్పించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని జిల్లా పరిషత్ చైర్మెన్ దాదాన్నగారి విఠల్ రావు అన్నారు.మంగళవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా బోర్గం(కే)గ్రామంలో ఇంటి ఇంటికి తిరుగుతూ పెద్దలు పనికి,పిల్లలు బాడీకి అనే నినాదంతో అవగాహన కల్పించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా పరిషత్ చైర్మెన్ విఠల్ రావు కోరారు.అనంతరం అమ్మ అదర్శ పాఠశాలల కింద జరుగుతున్న పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ క్రాంతి,కార్పొరేటర్ రాయ్ సింగ్,శ్రీనివాస్ ఏఈ,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పట్టివేత



**మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 11:** మండలంలోని మాణిక్ భండారు శివారులో గల వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను మాక్లూర్ ఎస్ఐ సుధీర్ రావు మంగళవారం పట్టుకున్నారు.ఎస్ఐ కథనం ప్రకారం గత కొంత కాలంగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నరన్న పక్క సమాచారం మేరకు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ప్రదేశానికి వెళ్లగా అక్కడ రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.పట్టుకున్న రెండు ట్రాక్టర్లను మాక్లూర్ పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ సుధీర్ రావు తెలిపారు.

## ‘మిషన్ భగీరథ’పై...

### (మొదటిపేజీ తరువాయి)

నీళ్లు రావడం లేదని కొందరు, వచ్చినా కొద్దిగానే వస్తున్నాయని మరి కొందరు చెబుతున్నారు. ఇంకొందరు మిషన్ భగీరథ కనెక్షన్ ఉన్నా, స్థానికంగా ఉన్న బోర్లు, బావుల ద్వారానే నీరు సరఫరా అవుతోందని అంటున్నారు. కానీ సర్వే అధికారులు వాటిని పట్టించుకోకుండా నల్లా ఉంది, నీళ్లు వస్తున్నాయి అని, అన్నీ రైటే అన్నట్లుగా నమోదు చేస్తు న్నారు. ఉదాహరణకు గుర్రంగడ్డ గ్రామానికి మిషన్ భగీరథ నీళ్లు సరఫరా కావడం లేదు. అయిన పైపు లైన్ల ద్వారా నీరు సరఫరా అవుతోందంటూ యాప్‌లో అప్‌లోడ్ చేశారు. కొన్ని గ్రామాల్లో కొత్త కాలనీలకు స్థానిక(ఆర్‌డబ్ల్యూఎస్) పథకాల ద్వారా నీటి సరఫరా జరుగుతున్నా, సాఫీగా నీటి సరఫరా అని నమోదు చేస్తున్నారు.

**జిల్లాలో మిషన్ భగీరథ అమలు ఇలా..**

జిల్లాలో మిషన్ భగీరథ పథకానికి జూరాల ప్రాజెక్టు నుంచి నీటి సరఫరా అవుతోంది. రూ.700 కోట్లతో పథకాన్ని పూర్తి చేసి 2018, జూలైలో ప్రారంభించారు. గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల్లోని 313 గ్రామాలు (255 గ్రామ పంచాయితీలు) నాలుగు మునిసిపాలిటీలకు నీటి సరఫరా జరుగుతోంది. ప్రతీ రోజు 80 ఎంఎల్‌డీ (మిలియన్ లీటర్లు) సరఫరా చేస్తున్నారు.

# మిషన్ భగీరథ కుళాయిలపై ఇంటింట సర్వే



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 11:** గ్రామాలలోని నిరుపేదలకు త్రాగునీరు అందించాలని ఉద్దేశంతో గత ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి మిషన్ భగీరథ కుళాయిలు పై ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండలంలోని 17 గ్రామ పంచాయతీ పరిధిలో ని ప్రతి ఇంటింటికి మిషన్ భగీరథ కుళాయిలు ఉన్న వాటి యొక్క వివరాలను కుటుంబాలకు సంబంధించిన ఆధార్ నమోదును చేసుకొని యాప్ లో వివరాలను నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కుళాయిలపై ఇంటింటి సర్వే గత పది రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజల సహకారం అందించాలని అధికారులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గౌస్ఉద్దీన్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రావు, గౌతమి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆమ్దా పూర్ గ్రామ సంఘం1లో శ్రీనిధి లోన్లలో గోల్ మాల్

**గత నాలుగు రోజులుగా గ్రామంలో కొనసాగిన శ్రీనిధి సోషల్ ఆడిట్**

**శ్రీనిధి లోన్ల రికవరిలో లెక్క తేలని 3 లక్షల 13 వేల 525 రూపాయలు - శ్రీనిధి లోన్లలో వి ఓ ఏ చేతివాటం**

**గ్రామ సంఘం 1 అధ్యక్షురాలు లింగమ్మ 31 వేలు దుర్వినియోగం.**



**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 11 :-** బోధన్ మండలం ఆమ్దా పూర్ గ్రామంలో గ్రామ సంఘం 1 లో శ్రీనిధి లోన్ల లో జరిగిన అవకతవకలపై జిల్లా మేనేజర్ వరలక్ష్మి ఆద్వర్యంలో సోషల్ ఆడిటర్స్ తో గ్రూపు మహిళా సభ్యుల నుంచి శ్రీనిధి లోన్లు వివరాలు సేకరించారు.మంగళవారం గ్రూపుల్లోని సభ్యులతో మహిళా సంఘం భవనంలో సమావేశం నిర్వహించారు.ఇట్టి సమావేశానికి జిల్లా ఆర్ ఎం రాందాస్ హాజరయ్యారు.ఆడిటర్స్ సేకరించిన వివరాల ప్రకారం గ్రామ సంఘం 1 లో గల మహిళా సభ్యులకు శ్రీనిధి లోన్లు 39 లక్షల 33 వేల 525 రూపాయాలు అందించారు.అందులో 36 లక్షల 13 వేల 713 రూపాయలు లెక్క తేలాల్సి ఉందని ఆడిటర్స్ తెలిపారు.ఇట్టి డబ్బులు వి ఓ ఏ అరుణ,అడిటర్స్ కు వివరణ ఇవ్వకపోగా ఇంకా పది రోజులు సమయం కావాలని కోరినట్లు అడిటర్స్ తెలిపారు.3 లక్షల 13 వేల 713 రూపాయలు వి ఓ ఏ అరుణ తన స్వంతానికి వాడుకున్నట్లు వెలుగులోకి వచ్చింది. శ్రీనిధి సొమ్ములు దుర్వినియోగం చేయడం పట్ల మహిళా సంఘ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు తీసుకున్న రుణాలు సొమ్ము జమ చేయకపోవడం వలన తాము ఆర్థికంగా నష్టపోతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు.మహిళా సంఘం అధ్యక్షురాలు లింగమ్మ 31 వేల రూపాయలు తన స్వంతానికి వాడుకున్నట్లు సమావేశంలో ఒప్పుకున్నారని,ఇవే కాకుండా ఇంకా 93 వేల రూపాయలు తనవద్దె నగదు ఉన్నట్లు తెలిపిందన్నారు.అట్టి డబ్బులు వెంటనే శ్రీనిధి రికవరిలో సంభందిత బ్యాంకు లో జమ చేయాలని అధ్యక్షురాలు లింగమ్మకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం గంగారాం,సీసీ పోశెట్టి,సాయికుమార్,సంఘ సభ్యులు పాల్గోన్నారు.

# బడికి వేళాయె!... (మొదటిపేజీ తరువాయి)

ఇక ఈ విద్యా సంవత్సరానికి (2024-25) సంబంధించిన అకాడమిక్ క్యాలెండర్‌ను కూడా విద్యాశాఖ ప్రకటించింది. దీని ప్రకారం.. ఈ ఏడాది మొత్తం 229 పనిదినాలు ఉంటాయి. జూన్ 12 నుంచి 2025 ఏప్రిల్ 24వ తేదీ వరకు పాఠశాలలు కొనసాగుతాయి. అక్టోబరు 13 నుంచి 25 వరకు 13 రోజులపాటు దసరా సెలవులు ఇస్తారు. డిసెంబరు 23 నుంచి 27 వరకు క్రిస్మస్ సెలవులు, వచ్చే ఏడాది జనవరి 12 నుంచి 17 వరకు ఆరు రోజులపాటు సంక్రాంతి సెలవులు ఉంటాయి. ఇక ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి 10వ తరగతి సిలబ్‌సను వచ్చే ఏడాది జనవరి 10వ తేదీలోపు పూర్తి చేయాల్సి ఉంటుంది. అనంతరం రివిజన్ తరగతులు నిర్వహించాలి. 1 నుంచి 9వ తరగతులకు సిలబ్‌సను ఫిబ్రవరి 28వ తేదీలోపు పూర్తి చేయాలి. విద్యార్థులందరికీ రోజూ ఐదు నిమిషాలపాటు యోగా, మెడిటేషన్ తరగతులు నిర్వహిస్తారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు మార్చిలో నిర్వహిస్తారు.

**మూడు నెలల్లో కొత్త టీచర్లు..**

రాష్ట్రంలో 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. మరో మూడు నెలల్లో ఈ కొత్త టీచర్లను నియమించడానికి వీలుగా ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించింది. వీరికితోడు 2008 డీఎస్సీకి సంబంధించి మరో 3వేల మంది ఉపాధ్యాయులను కూడా తీసుకోవాలని నిర్ణయించారు. ఇక పాఠశాలలో ఒక్క విద్యార్థి ఉన్నా.. దానిని మూసివేయకూడదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో కూడా స్కూళ్లను తెరవాలని అదికారులను ఆదేశించారు.జీరో అడ్మిషన్ స్కూళ్లను మాత్రమే మూసివేస్తారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఈసారి ఏకోపాధ్యాయ స్కూళ్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. మరోవైపు ప్రభుత్వ స్కూళ్లలో అడ్మిషన్లను పెంచాలని సర్కారు భావిస్తోంది. ఇందుకోసం బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించింది. స్కూళ్లు తెరిచిన తర్వాత దీనిని మరింత విస్తృతంగా నిర్వహించనున్నారు.బడికి దూరంగా ఉండే పిల్లలను గుర్తించి, వారిని ప్రభుత్వ బడుల్లో చేర్పించడానికి వీలుగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మరోవైపు టీచర్ల బదిలీల ప్రక్రియ కూడా కొనసాగుతోంది. వారం రోజుల్లో దీనిని పూర్తి చేయనున్నారు. దాంతో బదిలీ అయ్యే ఉపాధ్యాయులు కూడా తమ కొత్త పోస్టింగ్‌లో త్వరగా చేరడానికి అవకాశం ఉంటుంది. తద్వారా విద్యా సంవత్సరంలో విద్యార్థుల చదువు ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగే అవకాశం ఉంటుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.